
ఓల్డుబోయినపల్లి సీతారాంపురంలో వినాయకుడి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్


నవజీవన్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గణనాథుడిని దర్శించుకున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి


పాపిరెడ్డినగర్ కాలనీలో వినాయకుడి పూజలో పాల్గొన్న శ్రీధర్‌రెడ్డి, కాలనీవాసులు


సాయిచరణ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో పూజలందుకుంటున్న గణనాథుడు

# భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు

**కూకట్‌పల్లి జోన్ బృందం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి):** వినాయక నవరాత్రి వేడుకలు కూకట్‌పల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా కొనసాగుతున్నాయి. గణపతి మండపాల్లో విఘ్నేశ్వరుడికి భక్తులు పూజలు, ప్రత్యేక నైవేద్యాలు సమర్పిస్తున్నారు. ఆలయాలు, వీధులు, కాలనీలు విద్యుద్దీపాలతో అలంకరించబడి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. హైదర్‌నగర్ డివిజన్ అల్లాపూర్ సొసైటీ, విజేత గ్రీన్ హోమ్స్ కాలనీలో వినాయక మండపాల వద్ద ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూసాపేట ఆంజనేయనగర్, బాలాజీనగర్ మన అసోసియేషన్, కేపీహెచ్‌బీ ఆరోఫేజ్ పీవీఎస్ఆర్ పార్కు, ఆరోఫేజ్ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాల వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రతి ఇంటా సంతోషం, ఆనందం నెలకొనాలని భక్తులు, ప్రజాప్రతినిధులు కోరుకుంటున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు నర్సింహ యాదవ్, రవీందర్‌రెడ్డి, సతీష్‌గౌడ్, త్యనారాయణ, శ్రీనివాసరావు, రోజాదేవి, వెంకటేశ్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు బాబురావు, రంగారావు, పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


అల్లాపూర్ సొసైటీ వద్ద గణనాథుడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు


ఫతేనగర్ సాయిశివశక్తి సాయినాథ్‌గౌడ్ లంబోదరుడిని దర్శించుకున్న కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్


బాలాజీనగర్ మన అసోసియేషన్ గణపయ్య పూజలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ బాబురావు, వెంకట్‌రెడ్డి తదితరులు


మూసాపేట ఆంజనేయనగర్‌లో గణపతి పూజలో అన్నదాత ఉప్పు ప్రభాకర్, మండపం నిర్వాహకులు


వినాయకుడి పూజలో పాల్గొన్న కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ దంపతులు


ధరణినగర్: అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్


మాధవరం కాలనీలోని గణనాథుడిని దర్శించుకున్న కార్పొరేటర్ రోజాదేవి


పీజేఆర్‌నగర్‌లో కాంగ్రెస్ నాయకుడు జిల్లా గణేశ్ తదితరులు

## కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

**కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి):** కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. వంకాయ 45, టమాటా 31, బెండకాయ 45, పచ్చిమిర్చి 55, బజ్జీమిర్చి 50, కాకరకాయ 35, బీరకాయ 38, క్యాబేజీ 15, బీన్స్ 65, క్యారెట్ 47, గోబిపువ్వు 25, దొండకాయ 45, చిక్కుడుకాయ 65, గోరుచిక్కుడు 45, బీట్‌రూట్ 25, క్యాప్సికం 50, ఆలుగడ్డ 25, కీర 18, దోసకాయ 28, సొరకాయ 20, పొట్లకాయ 28, కంద 45, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 24, అరటికాయ 08-10, చామగడ్డ 21, ముల్లంగి 6-8, చిలగడదుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగకాయలు 4-5, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 105, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఆదివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.


చేనేత వస్త్ర ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్న మహిళలు

## ఆకట్టుకుంటున్న కళాసిల్క్స్ చేనేత వస్త్ర కళా ప్రదర్శన

- 65% తగ్గింపు ధరలతో అమ్మకాలు

**హైదరాబాద్ సిటీ, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి):** బోరబండ చౌరస్తా మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కళా సిల్క్స్ హస్తకళా చేనేత ప్రదర్శన మహిళలను ఆకట్టుకుంటోంది. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, కాంతావర్క్స్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కళంకారి, బెంగాల్ కాటన్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ జాకెట్‌లు, లక్నోచికాన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జువెలరీ వంటివి మహిళలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దేశవ్యాప్తంగా 14 నగరాలకు చెందిన చేనేతకారులు తమ ఉత్పత్తులను 70కి పైగా స్టాల్స్‌లో పెట్టి వినియోగదారులకు అందుబాటులో ఉంచారు. ప్రదర్శన ప్రవేశం ఉచితమని, వారం రోజుల్లో ప్రదర్శన ముగుస్తుందని నిర్వాహకులు వినోద్ నేగి తెలిపారు.

## రోడ్డుపై చెత్త వేసేందుకు మహిళ యత్నం

- అడ్డుకున్న పారిశుధ్య కార్మికురాలు
- సామాజిక మాధ్యమాల్లో వీడియో వైరల్

**కూకట్‌పల్లి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి):** "రోడ్లపై చెత్త వేయొద్దని చెబుతున్నా మీరు పట్టించుకోరు.. మేము రోజు రోడ్డు పక్కన వేస్తున్న చెత్తను తొలగిస్తూనే ఉన్నాం.. మీ ఇంటికి చెత్త బండి వస్తుంది.. అయినా మళ్లీ రోడ్డు పక్కనే చెత్త ఎలా వేస్తారు.. మేము మనుషులమా లేక గాడిదలమా" అంటూ పారిశుధ్య కార్మికురాలు స్థానిక మహిళను అడ్డుకున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. కూకట్‌పల్లి డివిజన్ ఆస్‌బెస్టాస్ కాలనీలో రోడ్డు పక్కన చెత్త వేయడానికి వచ్చిన మహిళను పారిశుధ్య కార్మికురాలు అడ్డుకుంది. చెత్తను ఇంటి ముందుకు వచ్చే వాహనానికి అందించాలని ఆమె మహిళకు సూచించింది. వీడియో చూసిన వారందరూ పారిశుధ్య కార్మికురాలిని అభినందిస్తున్నారు.


చెత్త వేసేందుకు వచ్చిన మహిళను అడ్డుకుంటున్న పారిశుధ్యసిబ్బంది

## నేడు 'క్విట్ ఇండియా సండే ఆన్ సైకిల్'

- ప్రారంభించనున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**గచ్చిబౌలి, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి):** అంతర్జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో 9రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. అందులో భాగంగా ఆదివారం ఉదయం 7 గంటలకు గచ్చిబౌలి స్టేడియంలో క్విట్ ఇండియా సండే ఆన్ సైకిల్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, సుమారు 1000 మంది సైకిలిస్టులు హాజరవుతారని పేర్కొన్నారు.

## ఉత్సాహంగా బృందగాన పోటీలు

**భెల్‌కాలనీ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి):** బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని జ్యోతి విద్యాలయ పాఠశాలలో భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ బృందగాన పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. సంగీత కళాకారులు, గాయనీగాయకులు, విద్యార్థులు నిర్వహించిన బృందగానం విశేషంగా ఆకట్టుకుంది. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి కళాకారులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కళలు, కళాకారులను గౌరవించాలని, తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరాలకు తెలియజేయాలన్నారు. చదువులో రాణిస్తూనే కళలపై పట్టు సాధించాలన్నారు. ప్రతి ఒక్కరిలో విభిన్నమైన కళలు ఉంటాయని, వారిని ప్రోత్సహిస్తే మంచి ఫలితాలతో రాణిస్తారన్నారు.



మాట్లాడుతున్న కార్పొరేటర్ సింధూరెడ్డి


హస్మత్‌పేట డంప్ యార్డు నుంచి కట్టమైసమ్మ ఆలయం వైపునకు వచ్చే దారిలో గుంతలు పడి, కంకర తేలిన రోడ్డు

## గణనాథుడి నిమజ్జనమెలా..?

- గుంతలమయమైన రహదారులు

**ఓల్డుబోయినపల్లి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి):** ఓల్డుబోయినపల్లి హస్మత్‌పేట బోయిన్ చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిమజ్జన కార్యక్రమానికి ప్రభుత్వం లక్షలాది రూపాయలు నిధులు వెచ్చించినప్పటికి నిమజ్జన ప్రాంతాల్లో అధికారులు సరైన పనులు చేపట్టలేదు. చెరువులో గడ్డిని తొలగించలేదు. హస్మత్‌పేట డంపింగ్ యార్డు నుంచి కట్టమైసమ్మ ఆలయం వరకు రోడ్డంతా గుంతలమయంగా మారింది. కంకర, డస్టు వేసినప్పటికీ ఇటీవల కురిసిన వర్షాలకు డస్టంతా కొట్టుకుపోయింది. వెంటనే అధికారులు గుంతలమయమైన రోడ్లను పూడ్చాలని, చెరువులో పెరిగిన గడ్డిని తొలగించాలని పలువురు అధికారులను కోరుతున్నారు.


బాధితుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఆస్‌బెస్టాస్ కాలనీ అధ్యక్షుడు నరేశ్

## గ్యాస్ సిలిండర్ ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

**కూకట్‌పల్లి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి):** గ్యాస్ సిలిండర్ పేలి చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు కార్పొరేటర్, కాలనీవాసులు ఆర్థిక సాయం అందించారు. ఆస్‌బెస్టాస్ కాలనీలో వినాయక చవితి పండుగ రోజున గ్యాస్ సిలిండర్ పేలి పలువురు గాయపడిన విషయం తెలిసిందే. అందులో ఏడుగురు ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా అందులో ఇద్దరిని ఇంటికి పంపించారు. క్షతగాత్రుల సమాచారం తెలుసుకున్న కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రూ.15వేలు, ఆస్‌బెస్టాస్ కాలనీ అధ్యక్షుడు రూ. 10వేలు, కాలనీవాసులు కూడా తమకు తోచిన సాయం అందజేసినట్లు కాలనీ అధ్యక్షుడు నరేశ్ తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య

**బాలానగర్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి):** ఆర్థిక ఇబ్బందులతో ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధి రంగారెడ్డినగర్‌లో శుక్రవారం రాత్రి జరిగింది. బాలానగర్ సీఐ నర్సింహ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన బిచిత్రకుమార్‌రౌత్, చిన్మయిరౌత్(37) దంపతులు బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి బాలానగర్ డివిజన్ రంగారెడ్డినగర్‌లో నివాసముంటున్నారు. వారికి కుమార్తె(16), కుమారుడు (9) ఉన్నారు. రంగారెడ్డినగర్‌లో లేథ్ మిషన్ పరిశ్రమను ఏర్పాటు చేసి జీవనం కొనసాగిస్తున్నారు. ఇటీవల ఆర్డర్లు తగ్గడంతో పరిశ్రమ ఏర్పాటుకు చేసిన అప్పులు పెరిగాయి. అప్పు ఇచ్చిన వారు డబ్బులు చెల్లించమని ఒత్తిడి చేయడంతో భార్యాభర్తలు తరచూ గొడవ పడేవారు. శుక్రవారం రోజున కూడా భార్యాభర్తలిద్దరూ గొడవ పడ్డారు. దీంతో అప్పులు చెల్లించడం ఎలా అని మనస్తాపానికి గురైన చిన్మయిరౌత్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. బయట నుంచి వచ్చిన భర్త స్థానికుల సాయంతో ఆమెను స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. భర్త ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

# వినాయక నిమజ్జనాలు షురూ


రంగదాముని చెరువు వద్ద క్రేన్ సాయంతో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న సిబ్బంది


రంగదాముని చెరువులో గణేషుడి నిమజ్జనం

**ఓల్డుబోయినపల్లి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి):** ఓల్డుబోయినపల్లి డివిజన్ హస్మత్‌పేట బోయిన్‌చెరువు వద్ద వినాయక నిమజ్జనాల సందడి మొదలైంది. మండపాలు, అపార్టుమెంట్ల వద్ద వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసిన నిర్వాహకులు తమ గణనాథులను నిమజ్జనాలకు తీసుకువస్తుండడంతో చెరువు కట్ట భక్తులతో కోలాహలంగా మారింది. నిమజ్జన వేడుకల ఏర్పాట్లను జీహెచ్ఎంసీ ఏజెన్సీకి అప్పగించింది. షిఫ్టుకు 8 మంది చొప్పున 24 మంది ఏజెన్సీ సిబ్బంది పని చేస్తున్నారు. శుక్రవారం నాటికి 670 వరకు విగ్రహాలను నిమజ్జనం చేసినట్టు వారు తెలిపారు.

**కేపీహెచ్‌బీకాలనీ:** కూకట్‌పల్లిలో గణేష్ నిమజ్జనాలు ఊపందుకున్నాయి. మూడు రోజుల పాటు పూజలు చేసిన భక్తులు, వినాయక మండపాల నిర్వాహకులు నాలుగో రోజు నిమజ్జనాలకు కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్‌కు తీసుకొచ్చారు. ఐడీఎల్ ట్యాంక్, రంగదాముని చెరువు వద్ద భక్తులు, చిన్నారుల సందడి నెలకొంది. నిమజ్జన ప్రదేశాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కేపీహెచ్‌బీలో తీరనున్న ట్రాఫిక్ కష్టాలు..!

**● రాజీవ్ రోటరీ కుదింపు ● రూ.30లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం ● స్థానికుల హర్షం**

**కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి):** కేపీహెచ్‌బీ కాలనీలో వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయా.. అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. వాహనదారుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని అధికారులు సుమారు రూ.11లక్షలతో రాజీవ్ రోటరీని కుదించారు. తాజాగా రూ.30లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. రాజీవ్ రోటరీ చుట్టూ వాహనాలు యూటర్న్ తీసుకునేలా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకుంటే వాహనదారులకు ప్రయోజనకరంగా ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### ట్రాఫిక్ సమస్యలకు చెక్..!

కేపీహెచ్‌బీ కాలనీలోని ప్రధాన కూడళ్లలో నెక్సస్ మాల్ ఎదురుగా ఉన్న రాజీవ్ రోటరీ ఒకటి. 2005లో ఈ ప్రాంతంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రారంభించారు. ఇది ప్రస్తుతం ఏడు రోడ్లకు చిరునామా. కేపీహెచ్‌బీ పరిసర ప్రాంతాల్లో ఎక్కువ లింక్ రోడ్లను కలుపుతూ ఉన్న చౌరస్తాల్లో దీన్నే ప్రధానంగా చెప్పుకోవచ్చు. రాజీవ్ రోటరీ ఎక్కువగా ఉండడంతో వాహనాలు రాకపోకలు సాగించడం కష్టంగా మారింది. దీంతో రోటరీకి రెండు వైపులా వాహనాల కోసం వదిలేసిన ప్రాంతంలో బారీకేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలను మూసివేశారు. ఇప్పటికే రాజీవ్ రోటరీని రెండు సార్లు కుదించిన అధికారులు తాజాగా జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు సంయుక్త ఆలోచన చేసి రాజీవ్ రోటరీని భారీగా కుదించారు. ప్రస్తుతం అక్కడ సీసీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర పెద్ద వాహనాలు యూటర్న్ తీసుకునేందుకు వీలుగా చౌరస్తాను అభివృద్ధి చేస్తున్నామని అధికారులు తెలిపారు. రాజీవ్‌గాంధీ విగ్రహం ముందు నుంచి యూటర్న్ తీసుకుంటే నెక్సస్ మాల్ ముందు ట్రాఫిక్ జామ్ తగ్గడంతో పాటు హైటెక్‌సిటీ నుంచి గోకుల్‌ప్లాట్స్ వెళ్లే వాహనదారులకు విముక్తి కలిగినట్లే.


తాజాగా కుదించిన రాజీవ్ రోటరీ


రాజీవ్‌గాంధీ రోటరీ వద్ద కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులు

### ఫ్రీ లెఫ్ట్‌కు మార్గం సుగమం కానుంది!



హైటెక్‌సిటీ వైపు నుంచి కేపీహెచ్‌బీ తొమ్మిదో ఫేజ్, ఆరోఫేజ్‌లకు వెళ్లే వాహనదారులకు ఫ్రీ లెఫ్ట్ తీసుకునేందుకు బాగుంటుంది. ఇప్పటి వరకు ఆర్టీసీ బస్సు ఆగితే అక్కడ ట్రాఫిక్ జామ్ అయ్యేది. ప్రస్తుతం రాజీవ్ రోటరీ కుదింపు, సీసీ రోడ్డు పూర్తయితే వాహన దారులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఫ్రీ లెఫ్ట్‌తో పాటు యూటర్న్ తీసుకునేలా అధికారులు ఏర్పాట్లు చేస్తారని ఆశిస్తున్నాం.

- అబ్దుల్ మస్తాన్, కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్

### త్వరలో అందుబాటులోకి



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పనుల్లో వేగం పెంచాం. గణనాథులు నిమజ్జనం అయ్యేలోపే సీసీ రోడ్డు వేస్తాం. రాజీవ్ రోటరీ కుదింపు, సీసీ రోడ్డు రెండు వేర్వేరు ప్యాకేజీలు కావడంతో సమయం పట్టింది. మధ్యలో వర్షాలు రావడంతో పనుల్లో జాప్యం జరిగింది. వారం రోజుల్లో అన్ని పనులు పూర్తిచేసి వాహనదారులకు అందుబాటులోకి తేవాలని టార్గెట్ పెట్టుకుని పనులు చేయిస్తున్నాం.

- ఈయూ రమేష్, ఏఈ, జీహెచ్ఎంసీ మూసాపేట సర్కిల్

## నేడు 'క్విట్ ఇండియా సండే ఆన్ సైకిల్'

● ప్రారంభించనున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

గచ్చిబౌలి, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో 9రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. అందులో భాగంగా ఆదివారం ఉదయం 7 గంటలకు గచ్చిబౌలి స్టేడియంలో క్విట్ ఇండియా సండే ఆన్ సైకిల్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, సుమారు 1000 మంది సైకిలిస్టులు హాజరవుతారని పేర్కొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

## ఉత్సాహంగా బృందగాన పోటీలు

ఖైల్‌కాలనీ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని జ్యోతి విద్యాలయ పాఠశాలలో భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ బృందగాన పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. సంగీత కళాకారులు, గాయనీ గాయలు, విద్యార్థులు నిర్వహించిన బృందగానం విశేషంగా ఆకట్టుకుంది. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి కళాకారులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కళలు, కళాకారులను గౌరవించాలని, తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను నేటి తరాలకు తెలియజేయాలన్నారు. చదువులో రాణిస్తూనే కళలపై పట్టు సాధించాలన్నారు. ప్రతి ఒక్కరిలో విభిన్నమైన కళలు ఉంటాయని, వారిని ప్రోత్సహిస్తే మంచి ఫలితాలతో రాణిస్తారన్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

చందానగర్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): చందానగర్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం విశేషపూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకాలు, అర్చనలు, పుష్పాలంకరణ, కల్యాణం, హోమం చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా అనురాగిణిరెడ్డి

గచ్చిబౌలి, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా డాక్టర్ అనురాగిణిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఈ స్థానంలో పనిచేసిన డాక్టర్ ప్రవీణ్ శంకర్ పదవీ విరమణ చేశారు. దీంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అనురాగిణిరెడ్డికి బాధ్యతలు అప్పగించింది. అనురాగిణిరెడ్డి కొండాపూర్ జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్నారు. అదనంగా జిల్లా ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించనున్నారు.


బాధ్యతలు స్వీకరిస్తున్న అనురాగిణిరెడ్డి


ఏఆర్ఎస్సైల దంపతులను సన్మానించిన అసిస్టెంట్ కమాండెంట్లు, బెటాలియన్ అధికారులు

## ఏఆర్ఎస్సైలకు ఉద్యోగ విరమణ సన్మానం

గచ్చిబౌలి, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): కొండాపూర్ 8వ బెటాలియన్‌లో ఏఆర్ఎస్సైలు రఘుపతిరెడ్డి, ఎం.అబ్రహం శనివారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి కమాండెంట్ రామకృష్ణ హాజరై అబ్రహం, రఘుపతిరెడ్డిలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు, బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుపై చెత్త వేసేందుకు మహిళ యత్నం

● అడ్డుకున్న పారిశుధ్య కార్మికురాలు

● సామాజిక మాధ్యమాల్లో వీడియో వైరల్

కూకట్‌పల్లి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): "రోడ్లపై చెత్త వేయొద్దని చెబుతున్నా మీరు పట్టించుకోరు.. మేము రోజు రోడ్డు పక్కన వేస్తున్న చెత్తను తొలగిస్తూనే ఉన్నాం.. మీ ఇంటికి చెత్త బండి వస్తుంది.. అయినా మళ్లీ రోడ్డు పక్కనే చెత్త ఎలా వేస్తారు.. మేము మనుషులమా లేక గాడిదలమా" అంటూ పారిశుధ్య కార్మికురాలు స్థానిక మహిళను అడ్డుకున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. కూకట్‌పల్లి డివిజన్ ఆస్‌బెస్టాస్ కాలనీలో రోడ్డు పక్కన చెత్త వేయడానికి వచ్చిన మహిళను పారిశుధ్య కార్మికురాలు అడ్డుకుంది. చెత్తను ఇంటి ముందుకు వచ్చే వాహనానికి అందించాలని ఆమె మహిళకు సూచించింది. వీడియో చూసిన వారందరూ పారిశుధ్య కార్మికురాలిని అభినందిస్తున్నారు.


చెత్త వేసేందుకు వచ్చిన మహిళను అడ్డుకుంటున్న పారిశుధ్య సిబ్బంది

## అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

మాదాపూర్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): కనువిందు చేసే నృత్యాలు చెవింపు చేసే సంగీతకులు ప్రేక్షకుల మదిని దోచుకున్నాయి. మాదాపూర్‌లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం చెన్నై నుంచి వచ్చిన కూచిపూడి నాట్య కళాకారుడు దిలీప్ తన ప్రదర్శనలో శివస్తుతి, రాధికాకృష్ణ అష్టపది, ఆనంద తాండవం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. మానస స్కూల్ ఆఫ్ డ్యాన్స్ ప్రణవి తుమ్మాటి శిష్య బృందం కూచిపూడి ప్రదర్శనలో అంబపరడకు, వినాయక కౌతం, మూషిక వాహన, బ్రహ్మాంజలి, ముద్దుగారేయ్ యశోద, ఇదిగో భద్రాద్రి, ప్లేట్‌పై నృత్యం, కుండపై నృత్యం, కృష్ణ శబ్దం అంశాలను రెయాన్స్, నాగ మానస, సహస్ర, పూర్వీక, సాయి అధ్య, గాయత్రి, చక్రికా, హిమబిందు, దీపాంవిత, రిషిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.


కళాకారుల నృత్య ప్రదర్శన


హైదర్‌నగర్ అల్లాపూర్ సొసైటీ వద్ద గణనాథుడి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు


వివేకానందనగర్ డివిజన్ మాధవరం కాలనీలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి


ఆల్విన్‌కాలనీ డివిజన్ ధరణినగర్‌లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్


గ్రీన్ వ్యాలీ అపార్టుమెంట్‌లో ఏర్పాటు చేసిన మండపం వద్ద పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, కాలనీ వాసులు

# గణనాథుడికి ఘన పూజలు

ఖైల్‌కాలనీ, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): బెల్ టౌన్‌షిప్, ఎంఐజీ కాలనీ, విద్యుత్ నగర్‌లలో ఏర్పాటు చేసిన మండపాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నాలుగు రోజుల క్రితం భక్తుల జయజయ ధ్వానాల మధ్య మండపాల్లో సుందరంగా కొలువుదీరిన గణనాథులకు పూజలు ప్రారంభం కాగా ఆయా ప్రాంతాల్లో చవితి వేడుకలు కొనసాగుతున్నాయి. బెల్ టౌన్‌షిప్‌ని వేంకటేశ్వర,యోగేశ్వర స్వామి దేవస్థానంలోని దశావతార మండపంలో ఏర్పాటు చేసిన గణేశుడికి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. శివాలయం, వినాయక ఆలయాల్లో విశేష పూజలు చేస్తున్నారు. బెల్ ఎంఐజీకాలనీ ఫోర్త్ ఫేజ్‌లో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు, కళాకారులకు మాజీ కౌన్సిలర్ జి.మోహన్‌గౌడ్ సర్టిఫికెట్లు, జ్ఞాపికలను అందజేశారు.

### సాయివైభవ్ కాలనీలో..

రాయదుర్గం, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): సాయి వైభవ కాలనీలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడికి కాలనీ వాసులు పూజలు చేశారు. పూర్తి పర్యావరణ అనుకూల వాతావరణంలో పూజలు నిర్వహిస్తున్నట్లు మండప నిర్వాహకులు తెలిపారు. ఐదడుగుల ఎత్తున్న వినాయకుడికి శనివారం ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. స్వామివారి మండపం వద్ద అన్నప్రసాద వితరణ కోసం మట్టి పాత్రలు, మట్టి గ్లాసులు వాడుతున్నారు.

### చెరువులను కలుషితం చేయొద్దు..

మియాపూర్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని, చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు ఇంటి వద్దనే విగ్రహాలను నిమజ్జనం చేసుకోవాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ భక్తులను కోరారు. గణేష్ చతుర్థి పూజల్లో భాగంగా శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని కోకనట్ గ్రో అపార్టుమెంట్స్, శ్రీల గార్డెన్, మయూరీనగర్ కాలనీలోని ఏఆర్‌కే టవర్స్ తదితర కాలనీల్లోని వినాయక మండపాల్లో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యాక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు.


శేరిలింగంపల్లి డివిజన్ సెంట్రల్ పార్కులో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్, కాలనీవాసులు

### హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీలలో..

హైదర్‌నగర్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): గణనాథుడి నవరాత్రి ఉత్సవాలు హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ డివిజన్‌లలో ఘనంగా కొనసాగుతున్నాయి. హైదర్‌నగర్ డివిజన్ అల్లాపూర్ సొసైటీ, విజేత గ్రీన్‌హోమ్స్ కాలనీలో వినాయక మండపాల వద్ద ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పూజలు చేశారు. వివేకానందనగర్ డివిజ్ మాధవరం కాలనీ, సంపద ఎన్‌క్లేవ్‌లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ రంగారావు, ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని వాంబేకాలనీ, ధరణినగర్‌లో వినాయక మండపాల వద్ద కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్, జయశంకర్‌కాలనీ, మహంకాళినగర్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్, మారేళ్ల శ్రీనివాస్, శశిధర్ ప్రత్యేక పూజలు చేశారు.


బాలింగ్ సత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వినాయక మండపాలకు బియ్యం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకుడు బాలింగ్ గౌతమ్‌గౌడ్


సాంస్కృతిక ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసిన మోహన్‌గౌడ్


లింగంపల్లి కూరగాయల మార్కెట్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు చేస్తున్న మార్కెట్ కమిటీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, మెంబర్లు


మసీద్‌బండలో వినాయకుడిని దర్శించుకున్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అనిల్‌యాదవ్


ఆల్విన్‌కాలనీ డివిజన్ పీజేఆర్‌నగర్‌లో పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్


కొండాపూర్ ప్రశాంతినగర్‌లో పూజల్లో పాల్గొన్న శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్

# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

బోరబండ/వెంగళరావునగర్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి పిలుపునిచ్చారు. బోరబండ డివిజన్ బలహీనవర్గాల కాలనీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను శనివారం ఆమె పర్యవేక్షించారు. బస్తీల్లో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ఆజమ్ నగర్, పెద్దమ్మగుడి నగర్, శిల్పి నగర్, విజయ్‌మేరీ బస్తీ, ప్రభుత్వ స్కూల్ తదితర ప్రాంతాల్లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు హబీబా సుల్తానా, పార్టీ డివిజన్ అధ్యక్షుడు అశోక్, నగర నాయకుడు కాసుల మహేష్‌గౌడ్, ఎం.డి.యూసుఫ్, రవీందర్, చెన్నయ్య, సత్యనారాయణ, చీకోటి కవిత, లక్ష్మి, మున్ని, మహబూబ్ బీ, మున్నా, పాషా పాల్గొన్నారు. కాగా, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహ్మద్ అజారుద్దీన్ పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్‌గా నియమితులైన బోడ రాంచందర్ ఆయనను కలిశారు. పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలని అజారుద్దీన్ సూచించారని ఈ సందర్భంగా రాంచందర్ తెలిపారు.


బలహీనవర్గాల కాలనీలో పాదయాత్ర చేస్తున్న శోభారాణి


బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఆస్‌బెస్టాస్ కాలనీ అధ్యక్షుడు నరేశ్

## గ్యాస్ సిలిండర్ ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

కూకట్‌పల్లి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): గ్యాస్ సిలిండర్ పేలి చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు కార్పొరేటర్, కాలనీవాసులు ఆర్థిక సాయం అందించారు. ఆస్‌బెస్టాస్ కాలనీలో వినాయక చవితి పండుగ రోజున గ్యాస్ సిలిండర్ పేలి పలువురు గాయపడిన విషయం తెలిసిందే. అందులో ఏడుగురు ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా అందులో ఇద్దరిని ఇంటికి పంపించారు. క్షతగాత్రుల సమాచారం తెలుసుకున్న కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రూ.15వేలు, ఆస్‌బెస్టాస్ కాలనీ అధ్యక్షుడు రూ. 10వేలు, కాలనీవాసులు కూడా తమకు తోచిన సాయం అందజేసినట్లు కాలనీ అధ్యక్షుడు నరేశ్ తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య

బాలానగర్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధి రంగారెడ్డినగర్‌లో శుక్రవారం రాత్రి జరిగింది. బాలానగర్ సీఐ నర్సింహ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన బిచిత్రకుమార్‌రౌత్, చిన్మయిరౌత్(37) దంపతులు బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి బాలానగర్ డివిజన్ రంగారెడ్డినగర్‌లో నివాసముంటున్నారు. వారికి కుమార్తె (16), కుమారుడు (9) ఉన్నారు. అప్పు చేసి రంగారెడ్డినగర్‌లో లేథ్ మిషన్ పరిశ్రమను ఏర్పాటు చేసి జీవనం కొనసాగిస్తున్నారు. ఇటీవల ఆర్డర్లు తగ్గడంతో అప్పులు తీర్చలేని పరిస్థితి ఏర్పడింది. అప్పు ఇచ్చిన వారు డబ్బులు చెల్లించమని ఒత్తిడి చేయడంతో భార్యాభర్తలు తరచూ గొడవ పడేవారు. ఈ క్రమంలో శుక్రవారం రోజున కూడా భార్యాభర్తలిద్దరూ గొడవ పడ్డారు. దీంతో అప్పులు చెల్లించడం ఎలా అని మనస్తాపానికి గురైన చిన్మయిరౌత్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. బయట నుంచి వచ్చిన భర్త స్థానికుల సాయంతో ఆమెను స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. భర్త ఫిర్యాదు మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

## టెన్నిస్ విజేతలు స్నిగ్ధ, విరాజ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): రాజా నరసింహారావు స్మారక ఐటీఎఫ్ జూనియర్స్ అండర్-18 టోర్నమెంట్ సింగిల్స్‌లో స్నిగ్ధ, విరాజ్ విజేతలుగా నిలిచారు. శనివారం న్యూ డైమెన్షన్స్ టెన్నిస్ అకాడమీలో జరిగిన ఫైనల్స్‌లో బాలికల సింగిల్స్‌లో స్నిగ్ధ 5-7, 6-2, 6-0తో ఐశ్వర్య జాదవ్‌పై, బాలుర సింగిల్స్‌లో విరాజ్ 6-1, 6-4తో విపుల్‌పై నెగ్గి, టైటిల్స్ సాధించారు. బాలుర డబుల్స్‌లో థామస్-ప్రణవ్ జోడీ, బాలికల జోడీలో నైనిక నరేందర్‌రెడ్డి-స్నిగ్ధ జంట విజేతలుగా నిలిచారు. రాష్ట్ర టెన్నిస్ సంఘం కార్యదర్శి అశోక్ విజేతలకు ట్రోఫీలు ప్రదానం చేశారు.

## నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

బోరబండ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): భారత సూక్ష్మ, చిన్న, మధ్య తరహా మంత్రిత్వ శాఖ(ఎంఎస్‌ఎంఈ) రాంనగర్‌లోని శ్రీశ్రీత్ ఎంటర్‌ప్రైజెస్‌లో జూట్ బ్యాగ్‌ల తయారీ, టైలరింగ్‌లో ఉచిత నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 1 నుంచి 45 రోజులపాటు ఉంటుంది. కార్యక్రమంలో భాగంగా ప్రాక్టికల్, మార్కెటింగ్‌పై మార్గదర్శకత్వం, వ్యాపారం ప్రారంభించడంపై శిక్షణ ఇస్తారు. రిజిస్ట్రేషన్ కోసం 9494959108కు ఫోన్ చేయాలని నిర్వాహకులు సూచించారు. అర్హత 10వ తరగతి ఉత్తీర్ణత, వయసు 45 సంవత్సరాలలోపు ఉండాలని వారు పేర్కొన్నారు.

## నూడిల్స్ తయారీ పరిశ్రమలో అగ్నిప్రమాదం

జీడిమెట్ల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని సుభాష్‌నగర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న ఓ నూడిల్స్ తయారీ పరిశ్రమలో శనివారం రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. సుభాష్‌నగర్ లాస్ట్ బస్టాప్ సమీపంలో నివాస ప్రాంతం మధ్య ధనరాజ్ అనే వ్యక్తి ఈ కంపెనీని అక్రమంగా నిర్వహిస్తున్నాడు. కాగా, ఈ నూడిల్స్ కంపెనీలో శనివారం రాత్రి ఒక్కసారిగా మంటలు వ్యాపించగా గమనించిన స్థానికులు ఫైర్ అధికారులకు సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. జీడిమెట్ల పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో సుభాష్‌నగర్ ప్రాంతంలో అంధకారం అలుముకుంది. జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తీరనున్న ట్రాఫిక్ కష్టాలు..!

● రాజీవ్ రోటరీ కుదింపు

● రూ.30 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ కాలనీలో వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయా.. అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. వాహనదారుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని అధికారులు సుమారు రూ.11లక్షలతో రాజీవ్ రోటరీని కుదించారు. తాజాగా రూ.30లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. రాజీవ్ రోటరీ చుట్టూ వాహనాలు యూటర్న్ తీసుకునేలా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకుంటే వాహనదారులకు ప్రయోజనకరంగా ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### ట్రాఫిక్ సమస్యలకు చెక్..!

కేపీహెచ్‌బీ కాలనీలోని ప్రధాన కూడళ్లలో నెక్సస్ మాల్ ఎదురుగా ఉన్న రాజీవ్ రోటరీ ఒకటి. 2005లో ఈ ప్రాంతంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రారంభించారు. ఇది ప్రస్తుతం ఏడు రోడ్లకు చిరునామా. కేపీహెచ్‌బీ పరిసర ప్రాంతాల్లో ఎక్కువ లింక్ రోడ్లను కలుపుతూ ఉన్న చౌరస్తాల్లో దీన్నే ప్రధానంగా చెప్పుకోవచ్చు. రాజీవ్ రోటరీ ఎక్కువగా ఉండడంతో వాహనాలు రాకపోకలు సాగించడం కష్టంగా మారింది. దీంతో రోటరీకి రెండు వైపులా వాహనాల కోసం వదిలేసిన ప్రాంతంలో బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలను మూసివేశారు. ఇప్పటికే రాజీవ్ రోటరీని రెండు సార్లు కుదించిన అధికారులు తాజాగా జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు సంయుక్త ఆలోచన చేసి రాజీవ్ రోటరీని భారీగా కుదించారు. ప్రస్తుతం అక్కడ సీసీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర పెద్ద వాహనాలు యూటర్న్ తీసుకునేందుకు వీలుగా చౌరస్తాను అభివృద్ధి చేస్తున్నామని అధికారులు తెలిపారు. రాజీవ్‌గాంధీ విగ్రహం ముందు నుంచి యూటర్న్ తీసుకుంటే నెక్సస్ మాల్ ముందు ట్రాఫిక్ జామ్ తగ్గడంతో పాటు హైటెక్‌సిటీ నుంచి గోకుల్‌ప్లాట్స్ వెళ్లే వాహనదారులకు విముక్తి కలిగినట్లే.


రాజీవ్‌గాంధీ రోటరీ వద్ద కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులు


తాజాగా కుదించిన రాజీవ్ రోటరీ

### ఫ్రీ లెఫ్ట్‌కు మార్గం సుగమం కానుంది



హైటెక్‌సిటీ వైపు నుంచి కేపీహెచ్‌బీ తొమ్మిదో ఫేజ్, ఆరోఫేజ్‌లకు వెళ్లే వాహన దారులకు ఫ్రీ లెఫ్ట్ తీసుకునేందుకు బాగుంటుంది. ఇప్పటి వరకు ఆర్టీసీ బస్సు ఆగితే అక్కడ ట్రాఫిక్ జామ్ అయ్యేది. ప్రస్తుతం రాజీవ్ రోటరీ కుదింపు, సీసీ రోడ్డు పూర్తయితే వాహన దారులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఫ్రీ లెఫ్ట్‌తో పాటు యూటర్న్ తీసుకునేలా అధికారులు ఏర్పాట్లు చేస్తారని ఆశిస్తున్నాం.

- అబ్దుల్ మస్తాన్, కేపీహెచ్‌బీ నాలుగోఫేజ్

### త్వరలో అందుబాటులోకి



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పనుల్లో వేగం పెంచాం. గణనాథులు నిమజ్జనం అయ్యేలోపే సీసీ రోడ్డు వేస్తాం. రాజీవ్ రోటరీ కుదింపు, సీసీ రోడ్డు రెండు వేర్వేరు ప్యాకేజీలు కావడంతో సమయం పట్టింది. మధ్యలో వర్షాలు రావడంతో పనుల్లో జాప్యం జరిగింది. వారం రోజుల్లో అన్ని పనులు పూర్తిచేసి వాహనదారులకు అందుబాటులోకి తేవాలని టార్గెట్ పెట్టుకుని పనులు చేయిస్తున్నాం.

- రమేష్, ఏఈ, మూసాపేట్ సర్కిల్


ఎంపీ ఈటలకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

## బాచుపల్లి జడ్పీహెచ్ఎస్‌లో మౌలిక సదుపాయాలు: ఎంపీ ఈటల

నిజాంపేట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలోని జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శనివారం ఆయన పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎంఈఓతో మాట్లాడి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులకు బాచుపల్లి జడ్పీహెచ్ స్కూలోని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మీసుబ్బారావు, శేఖర్‌యాదవ్, సుబ్బారావు, రచ్చ చక్రధర్ పాల్గొన్నారు.


చేతివృత్తుల విక్రయ ప్రదర్శనను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వర నాయక్

## మహిళలు స్వశక్తితో ఎదగాలి: కమిషనర్

దుండిగల్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి : దుండిగల్ మున్సిపాలిటీలో చేపట్టిన వంద రోజుల కార్యక్రమంలో భాగంగా పొదుపు సంఘాల మహిళలు తయారు చేసిన ఫుడ్, చేతివృత్తుల పరికరాలు, వీధి వ్యాపారుల ఫుడ్ ఫెస్టివల్‌ను శనివారం దుండిగల్ వార్డు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్ ప్రారంభించారు. మహిళలు స్వశక్తితో ఎదగాలని, వారికి కావాల్సిన బ్యాంకు రుణాలను మున్సిపల్ కార్యాలయం నుంచి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అదే విధంగా వీధి వ్యాపారులు ప్రభుత్వం అందిస్తున్న సాయం తీసుకుని ఆర్థికంగా బలపడాలని అన్నారు. కార్యక్రమంలో మెప్మా సీఓ మంజుల, మహిళా రిసోర్స్ పర్సన్స్ శాంత, రాణి, అరుణ, ఆదిలక్ష్మి, నాగమణి, మౌలాబీ, నుర్జత్, ఉమ, పొదుపు సంఘాల సభ్యులు, వీధి వ్యాపారులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న నిర్వాహకులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

## కెరియర్ గైడ్‌లైన్స్, హెల్త్ ఎడ్యుకేషన్‌పై అవగాహన

నిజాంపేట్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : లైఫ్ చారిటబుల్ ట్రస్ట్, ఒరాకిల్ కంపెనీ ఆధ్వర్యంలో ప్రగతినగర్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు కెరియర్ గైడ్‌లైన్స్, హెల్త్ ఎడ్యుకేషన్ గురించి శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లైఫ్ చారిటబుల్ ట్రస్ట్, ఒరాకిల్ కంపెనీ వలంటీర్లు పాల్గొని విద్యార్థులకు కెరియర్ గైడ్‌లైన్స్, ఆరోగ్య సంబంధిత సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఎలాంటి చదువులను ఎంచుకోవాలని, లక్ష్యాలను చేరుకోవడానికి ఎలాంటి మార్గాలను అనుసరించాలనే విషయాలను వివరించారు. మంచి ఆరోగ్యం కోసం విద్యార్థులు ఏయే జాగ్రత్తలు తీసుకోవాలనేది చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థులకు స్టేషనరీ బహూకరించారు. లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ డా.ప్రశాంత్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నయ్య, ఒరాకిల్ సంస్థ ప్రతినిధులు కిషన్, సతీష్, శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


బహుమతులు అందుకున్న విద్యార్థులతో నిర్వాహకులు

## అందమైన చేతి రాతతో ఆత్మవిశ్వాసం పెంపు

షాపూర్‌నగర్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): అందమైన చేతిరాతతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపుతో పాటు క్రమశిక్షణ, పరీక్షల్లో అధిక మార్కులు సాధించవచ్చని హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షుడు విజయ్‌కుమార్ అన్నారు. జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో సూరారం కాలనీ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రెండు వారాలుగా నిర్వహిస్తున్న ల్యూసిడా చేతిరాత శిక్షణ శిబిరం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విజ య్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై చేతి రాతలో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల కు బహుమతులు అందజేశారు. పేద విద్యార్థుల కోసం ఉచితంగా ల్యూసిడా చేతిరాత శిక్షణ శిబిరం నిర్వహించిన జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ డైరెక్టర్ వంపు మల్లయ్యను పాఠశాల హెచ్‌ఎం యాదగిరి శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హనుమంతరావు, జావీద్, యాదగిరి, పుణ్యవతి పాల్గొన్నారు.


కుత్బుల్లాపూర్‌లోని రాజీవ్‌యూత్ అసోసియేషన్ మండపం వద్ద అన్నదానాన్ని ప్రారంభించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్‌గౌడ్, తదితరులు


ఎంసీడబ్ల్యూఏ సొసైటీలో గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బలరామ్ నిర్వహించిన పూజల్లో బీఆర్ఎస్, ఉద్యమ నాయకులు సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్ తదితరులు


సూరారం డివిజన్ రాంకీ బస్తీలో హనుమంతు కమిటీ గణనాథునికి పూజలు చేసిన కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సురేష్‌రెడ్డి తదితరులు


నిజాంపేట కార్పొరేషన్‌లో జరిగిన గణేష్ పూజల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తదితరులు

# విఘ్నరాజా.. విజయాలివ్వు!

**భక్తులను ఆకట్టుకుంటున్న మండపాలు ● పలుచోట్ల అన్నదానాలు**

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, కుత్బుల్లాపూర్, గాజుల రామారం జంట సర్కిళ్లతో పాటు కొంపల్లి, దుండిగల్ మున్సి పాలిటీల పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లో వివిధ డిజైన్లలో రూపొందించిన మండపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో 4వ రోజైన శని వారం పెద్ద సంఖ్యలో భక్తులు మండపాలను సందర్శించి గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక విఘ్నాలను తొలగించి తాము అనుకున్న పనుల్లో విజయం ఇవ్వాలని బొజ్జ గణపయ్యను వేడుకున్నారు. పలు మండ పాల వద్ద ఉత్సవాల నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. అదే విధంగా పలు ప్రాంతాల్లో ఉట్టి కొట్టే కార్య క్రమాన్ని నిర్వహించగా, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.


భాగ్యరథి కళాశాలలో జరిగిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు


పద్మానగర్ ఫేజ్-2, బాపూనగర్ సరిహద్దులో కొలువైన గణనాథుడికి పూజలు చేస్తున్న భక్తులు


బాచుపల్లి కేఆర్‌సీఆర్ కాలనీలోని మండపం వద్ద అన్నదానంలో పాల్గొన్న అసోసియేషన్ సభ్యుడు సుబ్బారావు


బాపూనగర్‌లోని వాయుపుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదానం


డీపోచంపల్లిలో మాజీ వార్డు సభ్యుడు శ్యాంగౌడ్ ఇంట్లో గణేషుడికి పూజలు


నిజాంపేట జర్నలిస్ట్ కాలనీలోని మండపం వద్ద అన్నదానాన్ని ప్రారంభిస్తున్న తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆస్కాని మారుతీసాగర్, మాధవి దంపతులు


పట్టాలు అందుకున్న విద్యార్థులతో ముఖ్యఅతిథులు

## సమాజం పట్ల బాధ్యతతో మెలగాలి

● ఇంజినీరింగ్ పట్టభద్రులకు జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి సూచన

నిజాంపేట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లిలోని గోకరాజు గంగరాజు ఇంజినీరింగ్ కళాశాల 25వ పట్టభద్రుల వేడుకలు శనివారం జరిగాయి. ముఖ్య అతిథిగా జేఎన్‌టీయూ వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి, విశిష్ట అతిథిగా ఇన్ఫోసిస్ వైస్ ప్రెసిడెంట్ ప్రణవ్ భరద్వాజా హాజరయ్యారు. వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, గోకరాజు వంటి అత్యుత్తమ విద్యాసంస్థ నుంచి పట్టాలు పొందడం చాలా అదృష్టమని అన్నారు. పట్టభద్రులంతా సమాజం పట్ల బాధ్యతతో మెలగాలని సూచించారు. ప్రస్తుతం యూఎస్ఏలో ఉన్న పరిస్థితుల నేపథ్యంలో విద్యార్థులు జర్మనీ వంటి దేశాలలో ఉపాధి అవకాశాలు, పై చదువుల గురించి ఆలోచించాలని సూచించారు. అదే సమయంలో థింక్ లోకల్ ఆర్ట్ గ్లోబల్ నినాదంతో వారి భవిష్యత్ నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. విశిష్ట అతిథి ఇన్ఫోసిస్ వైస్ ప్రెసిడెంట్ ప్రణవ్ భరద్వాజ మాట్లాడుతూ, కోవిడ్ కష్టకాలంలో ఇంజినీరింగ్ విద్యను అభ్యసించి ఈరోజు పట్టభద్రులు కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గోల్డ్ మెడ ల్స్ ప్రదానం చేసి, ఇంజనీరింగ్ ఉత్తీర్ణులైన వారికి పట్టాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.ప్రవీణ్, సమన్వయకర్త ఏఐఎంఎల్ విభాగాధిపతి డా.కరుణ పాల్గొన్నారు.

## నూడిల్స్ తయారీ పరిశ్రమలో అగ్నిప్రమాదం

జీడిమెట్ల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని సుభాష్‌నగర్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న ఓ నూడిల్స్ తయారీ పరిశ్రమలో శనివారం రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. సుభాష్‌నగర్ లాస్ట్ బస్టాప్ సమీపంలో నివాస ప్రాంతం మధ్య ధనరాజ్ అనే వ్యక్తి ఈ కంపెనీని అక్రమంగా నిర్వహిస్తున్నాడు. కాగా, ఈ నూడిల్స్ కంపెనీలో శని వారం రాత్రి ఒక్కసారిగా మంటలు వ్యాపించగా గమనించిన స్థానికులు ఫైర్ అధికారులకు సమాచారం అందించారు. ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. జీడిమెట్ల పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. విద్యుత్ శాఖ అధికారులు కరెంట్ సరఫరాను నిలిపివేయడంతో సుభాష్‌నగర్ ప్రాంతంలో అంధకారం అలుముకుంది. జీడిమె

## గుర్తు తెలియని మహిళ మృతి

జీడిమెట్ల, ఆగస్టు30 (ఆంధ్రజ్యోతి): సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని నారాయణ ఆసుపత్రి సమీపంలో గల శక్తి కాంప్లెక్స్‌లో దాదాపు 40 ఏళ్ల వయస్సు కలిగిన గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. మృతురాలు కొంతకాలంగా ఈ ప్రాంతంలో భిక్షాటన చేస్తూ జీవిస్తోందని, అనారోగ్యం కారణంగా మృతి చెంది ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నా రు. ఈమె వివరాలు ఎవరికైనా తెలిస్తే సూరారం పోలీసులను సం ప్రదించాలని సీఐ సుధీర్‌కృష్ణ కోరారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


మహిళ మృతదేహం

## జాతీయ ఫెన్సింగ్ పోటీలకు 24 మంది

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): జాతీయ క్యాడెట్ అండర్-17 ఫెన్సింగ్ చాంపియన్‌షిప్ కోసం తెలంగాణ ఫెన్సింగ్ సంఘం సెలెక్షన్ ట్రయల్స్ నిర్వహించింది. బాచుపల్లిలోని మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రాంగణంలో నిర్వహించిన ట్రయల్స్‌లో మొత్తం 88 మంది ఫెన్సర్లు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభావంతులైన 24 మందిని వచ్చే నెల 8 నుంచి 13వ తేదీ మధ్య ఉత్తరాఖండ్‌లో జరిగే జాతీయ పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మమత వైద్య సంస్థ డిప్యూటీ సూపరెంటెండెంట్ ప్రణీత్ రెడ్డి, స్పోర్ట్స్ ఇన్‌చార్జ్ ధీరజ్ రెడ్డి, రాష్ట్ర ఫెన్సింగ్ సంఘం కార్యదర్శి వై.శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి సందీప్ పాల్గొన్నారు.


పోటీల్లో పాల్గొన్న ఫెన్సర్లు

## లడ్డూ వేలం



పేట్‌బషీరాబాద్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల డివిజన్ ఎన్‌సీఎల్ కాలనీలోని మండపంలో వినాయకుడి వద్ద ఉంచిన లడ్డూను ఉత్సవ కమిటీ సభ్యులు శనివారం వేలం వేశారు. శ్రీని ఎన్‌క్లేవ్ నివాసి సురేందర్‌రెడ్డి రూ.55 వేల 507 లకు దక్కించు కున్నారు. కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించి లడ్డూను అందజేశారు.

## జీడిమెట్ల ట్రాఫిక్ పీఎస్ పరిధిలో ట్రాఫిక్ మళ్లింపులు

గాజులరామారం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): వినాయక నిమజ్జనం సందర్భంగా జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు సైబరాబాద్ పోలీసులు, జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

● జీడిమెట్ల నుంచి బాలానగర్, గండిమైసమ్మ వైపునకు వెళ్లే వాహనాలు గండిమైసమ్మ నుంచి జీడిమెట్ల, బాలానగర్ వైపు వెళ్లే భారీ వాహనాలను బహదూర్‌పల్లి జంక్షన్ మీద నుంచి దూలపల్లి గ్రామం ఎన్టీఆర్ విగ్రహం, జీడిమెట్ల ఇండస్ట్రీయల్ ఏరియా నుంచి సబ్- స్టేషన్ నుంచి షాపూర్‌నగర్ ప్రధాన రోడ్డు మీదుగా బాలానగర్ వైపు వెళ్లాని సూచించారు.

● అలాగే బాలానగర్, జీడిమెట్ల-2 నుంచి గండిమైసమ్మ వైపునకు వెళ్లే వాహనాలు సూరారం గ్రామం, స్నేక్ గార్డెన్ నుంచి బౌరంపేట గండి మైసమ్మ వద్ద నుంచి వెళ్లాలన్నారు. బహదూర్‌పల్లి నుంచి సూరారం జంక్షన్ వరకు భారీ వాహనాలు తిరిగేందుకు అనుమతి లేదని, అలాగే ట్రాఫిక్ మళ్లింపునకు సంబంధించిన సలహాలు, సమాచారం కోసం హెల్ప్‌లైన్ నెంబర్ 8712663584 ను సంప్రదించాలని పోలీసులు కోరారు.


నృత్యం చేస్తున్న విద్యార్థినులు

## ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

దుండిగల్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : బహదూర్‌పల్లిలోని కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ నాగేందర్ మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివితే వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని, చదువుతోనే సమాజంలో గౌరవం పెరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు ఉపేందర్, పరశురాం, వెంకటేష్, అజిత్, మనోహర్, సాయికృష్ణ , శివకుమార్ పాల్గొన్నారు.


మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్‌ను కలిసిన వివిధ కాలనీల ప్రతినిధులు

## సమస్యలను పరిష్కరించాలని వినతులు

షాపూర్‌నగర్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ను షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో శనివారం కలిశారు. ఈ సందర్భంగా పలువురు తమ ప్రాంతంలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని శ్రీశైలంగౌడ్ వారికి హామీ ఇచ్చారు. ఇలా ఉండగా, మరికొందరు తమ కాలనీల్లో జరుగుతున్న వినాయక చవితి ఉత్సవా లు, అన్నదాన కార్యక్రమాలకు రావాలని ఆహ్వానపత్రికలు అందజేశారు.

# పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తం

**కాలనీల్లో పేరుకుపోతున్న చెత్త ●వర్షాలకు కుళ్లిపోయి దుర్వాసన ● పందులు, దోమల స్వైరవిహారం ●రోగాల బారిన జనం**

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి నగర్, జీడిమెట్ల డివిజన్లలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. రంగారెడ్డి నగర్ డివిజన్‌లోని ఏపీహెచ్‌బీ కాలనీ, గిరినగర్ ప్రభుత్వ పాఠశాల వద్ద, జీడిమెట్ల డివిజన్‌లోని ఫస్ట్ ఎవెన్యూ కాలనీకి ఎంఎన్ రెడ్డి నగర్ నుంచి వచ్చే ప్రధాన రహదారి పక్కనే చెత్త పేరుకుపోయింది. ఇటీవల కురుస్తున్న వర్షాలతో చెత్త కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లు తోంది. దీంతో ఆ ప్రాంతంలో పందులు, ఈగలు, దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో డెంగీ, మలేరియా వంటి రోగాల బారినపడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. వర్షాకాలంలో అధికారులు చెత్తను తొలగించడంలో విఫల వుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని ఆయా ప్రాంతాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.


ఫస్ట్ ఎవెన్యూ కాలనీ సమీపంలోని చెత్తలో సంచరిస్తున్న పందులు


ప్రభుత్వ పాఠశాల సమీపంలో పేరుకుపోయిన చెత్త

### అంబేడ్కర్‌నగర్‌లో ..

కుత్బుల్లాపూర్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని అంబేడ్కర్‌నగర్‌లో పారిశుధ్య వ్యవస్థ అధ్వానంగా తయారైంది. కాలనీలో చెత్త సేకరణకు సరిగా చేయకపోవడంతో కొందరు తమ ఇళ్లలోని చెత్తను తెచ్చి రోడ్డు పక్కనే పడేస్తున్నారని స్థానికులు చెప్తున్నారు. చెత్త సేకరణ సరిగా చేస్తే ఈ పరిస్థితులు వచ్చేవి కావని కాలనీవాసులంటున్నారు. రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తను తొలగించి, మరోసారి ఇక్కడ ఎవ్వరూ చెత్తను వేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


అంబేడ్కర్‌నగర్‌లో రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త